భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పిలేట్ జ్యూరిస్ డిక్షన్

సివిల్ అప్పీలు నెంబర్లు 2918-2921/2019

(యస్.ఎల్.పి. (సి) నెంబర్లు 35578 – 35581/2015)

తణుకు తాలూకా గ్రామ అధికారుల సంఘం - అప్పీలుదారులు

మరియు

తణుకు పురపాలక సంస్థ

మరియు ఇతరులు - ప్రతివాదులు

తీర్పు:

అభేమనోహర్ సాప్రే, జడ్జి.

1. అనుమతి ఇవ్వబడినది.

2. తేదీ 01.05.2015 నాడు, తెలంగాణ మరియు ఆంధ్రరాష్ట్ర ఉన్నత న్యాయస్థానం, హైదరాబాదు వారి, సెకండ్ అప్పీలు నంబర్లు. 396 మరియు 414/2014 మరియు సి.ఆర్.పి.నెంబరు. 2069/2014 మరియు 2073/2014 అప్పీలు దారుల ఇట్టి కేసులను కొట్టి వేస్తూ ఇచ్చిన అంతిమ తీర్పు మరియు ఉత్తర్వులను, సవాలు చేస్తూ ఇట్టి అప్పీళ్ళు వేయబడినవి.

3. ఈ అప్పీల్లను పరిష్కరించుటకు ఈ క్రింద విధంగా కొన్ని విషయాలను చెప్పవలసిన అవసరం వున్నది.

4. వ్యాజ్య భూమి సంబంధించి ప్రతివాదులపై అప్పీలుదారుడు వేసిన సివిల్ వ్యాజ్యంలో అప్పీలుదారుడు – ఫిర్యాదీదారుడు, ప్రతివాదులు ఎదిరి ప్రతివాదులు, ఈ దానిపై ఈ సివిల్ అప్పీళ్ళు వచ్చినవి.

5. వ్యాజ్య-భూమి సంబంధించి, అప్పీలు దారుడు ప్రతివాదులపై రెండు సివిల్ అప్పీళ్ళు వేయుట జరిగినది. ఒకటి శాశ్వత ఇంజన్షన్ కొరకు (ఒ.ఎస్.నెం. 384/1986), మరియొకటి బకాయి వున్న కిరాయి వసూలు కొరకు (ఒ.ఎస్.నెం. 226/1987). ఈ రెండు సివిల్ అప్పీళ్ళు తణుకు, ప్రధమ అదనపు జిల్లా మున్సిఫ్ కోర్టులో వేయబడినవి.

6. 14.08.1996 నాడు తీర్పు/డిక్రీ ద్వారా అదనపు జిల్లా మున్సిఫ్ రెండు వ్యాజ్యాలలో డిక్రీ ఇవ్వటం జరిగినది.

7. ప్రతివాది సంఖ్య.1 (ప్రతివాది సంఖ్య.1) ని ఖాళీ చేయవల్సిందని కూడా వాది, అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) తణుకు, కోర్టులో, వ్యాజ్యం సంఖ్య.5/1987 ద్వారా, కోరుట జరిగినది. 20.01.1997 ఉత్తర్వుల ద్వారా, అద్దె నియంత్రణాధికారి ఉత్తర్వులు మరియు డిక్రీని వాదికి అనుకూలంగా, ప్రతివాది సంఖ్య – 1 ని, వ్యాజ్య – భూమిని వాదికి స్వాధీన పర్చవల్సిందని, ఆజ్ఞాపించుట జరిగినది.

8. ఆర్.సి.సి.సంఖ్య 5/1987 నందలి అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) తణుకు, ముందు, ప్రతివాది సంఖ్య -1, జమ చేసిన రూ. 42,400/- చెక్కు విడుదల కోరుతూ దరఖాస్తు వేసినారు. తేదీ 14.05.1997 నాడు అట్టి దరఖాస్తును అద్దె నియంత్రణాధికారి కొట్టివేయుట జరిగినది.

9. అట్టి ఉత్తర్వులు వలన అన్యాయం జరిగిందని భావించిన వాది, సీనియర్ సివిల్ జడ్జి, తణుకు, సమక్షంలో సి.ఎమ్.ఏ.సంఖ్య 13/1997 వేయుట జరిగినది. తేదీ 20.01.1997 నాడు అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) ఉత్తర్వులు వలన అన్యాయం జరిగిందని తలచిన, ప్రతివాది సంఖ్య – 1, సీనియర్ సివిల్ జడ్జి, తణుకు సమక్షంలో సి.ఎమ్.ఏ. సంఖ్య 8/1997 వేయిట జరిగినది.

10. తణుకు, సీనియర్ సివిల్ జడ్జి గారు రెండు వ్యాజ్యాలను స్వీకరించినారు. తేదీ 21.01.2004 నాటి ఉత్తర్వులు ద్వారా, సీనియర్ సివిల్ జడ్జి గారు, సంఖ్య – 1, ప్రతివాది యొక్క దరఖాస్తు వారికి అనుకూలముగాను, మరియు తేదీ 20.01.1997 నాటి అద్దె నియంత్రణాధికారి(ప్రధాన జిల్లా మున్సిఫ్) ఉత్తర్వులను రద్దు చేస్తూ, వారి యొక్క దరఖాస్తు కొట్టివేస్తూ తద్వారా తేదీ 14.05.1997 నాటి ఉత్తర్వులు నిర్ధారణ చేయుట జరిగినది.

11. తేదీ 14.08.1996 నాటి అదనపు జిల్లా మున్సిఫ్ ఉత్తర్వు వలన అన్యాయంకు సరియైన ప్రతివాది సంఖ్య – 1, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అప్పీల్ సూట్ సంఖ్యలు 69 మరియు 70/1996 వేయుట జరిగినది. తేదీ 21.01.2004 సీనియర్ సివిల్ జడ్జి గారు తేదీ 14.08.1996 నాటి ఉత్తర్వులను త్రోసిపుచ్చుట ద్వారా, పైన చెప్పిన అప్పీలు సూట్లను అనుకూలముగా తీర్పు చెప్పుట జరిగినది.

12. తేదీ 21.01.2014 నాటి రెండు మొదటి అప్పిలేటు కోర్టు యొక్క తీర్పులవల్ల అప్పీలు దారుడు (వాది) అన్యాయానికి గురియై రెండు సెకండ్ అప్పీళ్ళు ఎస్.ఏ.సంఖ్యలు 396 మరియు 414/2004, మరియు సి.ఆర్.పి.సంఖ్య. 2069 మరియు 2073/2004 ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో వేయుట జరిగినది.

13. ఈ క్రింది మూడు అతిముఖ్య న్యాయపరమైన ప్రశ్నలపై, ఇట్టి సెకండ్ అప్పీళ్ళను, ఉన్నత న్యాయస్థానం స్వీకరించుట జరిగినది.

అ. ఎటువంటి ఆధారాలు లేకుండానే, క్రింది అప్పీళ్ళ కోర్టు, వాది యొక్క సంఘం పని చేయుటలేదని, నిర్ణయించుట సరియైనదేనా?

ఆ. ఒక గుర్తింపు పొందిన సంఘానికి, క్రయ పత్రం ద్వారా సంప్రాప్తించిన స్థిరాస్థి, ఎట్టి దాన క్రయ పత్రాలు లేకుండగానే, నిరూపిత కిరాయి దారునికి చెందునా?

ఇ. భారతదేశపు సాక్ష్యాధారాలు చట్టం, విభాగం 116, లోని నిబంధనలకు వ్యతిరేకంగా, కేవలం కిరాయి నిమిత్తం ప్రవేశ పెట్టబడిన కిరాయి దారుడు, తాను కిరాయి దారుడుగా అంగీకరిస్తూనే అదే స్థిరాస్థిపై యాజమాన్యత కోరవచ్చునా?

14. ఉన్నత న్యాయస్థానం, ఇట్టి అప్పీళ్ళను మరియు రివిజన్ పిటీషన్లను కొట్టివేయగా, వాది ప్రత్యేక అనుమతి ద్వారా, సర్వోన్నత న్యాయస్థానం వద్దకు ఈ అప్పీళ్ళను వేయుట జరిగినది.

15. అందువలన, ఈ అప్పీళ్ళలోని క్లుప్తమైన వివాదం ఏమనగా, వాదికి చెందిన సెకండ్ అప్పీళ్ళను, ఉన్నత న్యాయస్థానం కొట్టి వేయుట న్యాయబద్ధమేనా.

16. కక్షదారుల న్యాయకోవిదుల వాదన మీదట, కేసుకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించిన తరువాత, ఉన్నత న్యాయస్థానం వారి ఉత్తర్వులను కొట్టి వేస్తూ, ఈ అప్పీల్లలో అనుకూలంగా తీర్పు యిచ్చుటకు మొగ్గు చూపుతూ సెకండ్ అప్పీళ్ళను మరియు రివిజన్ పిటీషన్లు, ఈ క్రింద చెప్పబడినట్లుగా, యోగ్యత ఆధారంగా, మరలా పరిష్కరించుట కొరకు ఉన్నత న్యాయస్థానంకు పంపబడుచున్నవి.

17. ఉన్నత న్యాయస్థానానికి ఈ కేసులు తిరిగి పంపవల్సిన కారణం ఎందువలన కలిగిందంటే, వివాదిత తీర్పును పరిశీలించిన మీదట, మాకు తెల్సింది ఏమంటే, ఉన్నత న్యాయస్థానం వారు పై లేవనెత్తిన ముఖ్య న్యాయపరమైన ప్రశ్నల పరంగా సెకండ్ అప్పీళ్ళను స్వీకరించి, ఈ లేవనెత్తిన మూడు ప్రశ్నలకు సమాధానం ఇవ్వవల్సి ఉండగా, వాటి బదులు లేవనెత్తని ప్రశ్నకు సమాధానం ఇస్తూ అప్పీళ్ళను కొట్టి వేయడం జరిగింది.

18. మా దృష్టిలో, ఉన్నత న్యాయస్థానం, సెకండ్ అప్పీళ్ళను, సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908, విభాగం 100 (4) కు లోబడి, గుర్తించిన ప్రశ్నలకు మాత్రమే, కేవలం పరిష్కరించవల్సిన విషయం గమనించుటలో విఫలమైంది.

కానీ, ఒక వేళ, కేసు జరుగుతున్న సమయంలో, సెకండ్ అప్పీలులో, ఏదైనా వేరొక బలీయమైన, న్యాయపరమైన ప్రశ్న ఉన్నదని, న్యాయస్థానం తలిస్తే వారి పరిధిలోనే, సరియైన కారణం చూపిస్తూ మాత్రమే అటువంటి ప్రశ్నకు లేవనెత్తగలరు. అదే సమయంలో, వాదనలు జరుగునప్పుడు, కూర్చిన న్యాయపరమైన ప్రశ్నలు, అవి అప్పీలుకు సంబంధించిన ప్రశ్నలు కాజాలవని, వాదించుటకు ప్రతివాది కూడా అర్హత కలిగి వున్నారు (స్మృతి, విభాగం 100 (5) మరియు నిబంధనలు).

19. సెకండ్ అప్పీలు స్వీకరించునపుడు కూర్చబడని న్యాయ పరమైన ప్రశ్న(లు) గాని, లేదా, స్మృతి, విభాగం 100 (5) నిబంధనలు లోబడిన, శాసన బద్ధమైన, సూచించబడిన, పద్ధతిని పాటించుటను ధృవపరచుకొనక, కూర్చినటువంటి న్యాయ పరమైన ప్రశ్న(లు)కు గానీ, సమాధానం ఇస్తూ, ఉన్నత న్యాయస్థానం, పరిష్కరించుట, న్యాయపరంగా నిలువజాలదు.

20. పైన ఉదహరించినట్లుగా, ఉన్నత న్యాయస్థానం, తను కూర్చిన మూడు న్యాయపరమైన ప్రశ్నలకు, వాటి యొక్క వాటి క్రమంలో వాటి యొక్క విశిష్టతలకు సంబంధించి ఏ ఒక్క ప్రశ్నకు, ఏదో విధంగా సమాధానం ఇవ్వలేదు. కాని తను వేయని న్యాయపరమైన ప్రశ్నపై సెకండ్ అప్పీల్సును కొట్టి వేసిందో అది వ్యాజ్యం సమర్థనీయతకు చెందిన, అది కూర్చబడిన మూడు ప్రశ్నలకు భాగమైనా కాదు, లేదా స్మృతి, విభాగం 100 (5) కు లోబడిన నిబంధన సహాయం తీసుకుని కూర్చిన ప్రశ్న కూడా కాదు.

21. ఉన్నతన్యాయస్థానం వారు కేసు విశిష్టత గురించి రికార్డు చేసిన పరిశీలనలు న్యాయమైనవని, సరియైనవేనని, అందువలన వాటిని చెదర గొట్టరాదని, ప్రతివాదుల వకీలు తన వాదనల ద్వారా మనఃపూర్వక ప్రయత్నం చేసినారు.

పైన చెప్పబడిన అభిప్రాయం దృష్ట్యా మేము ఆమె యొక్క వాదనలతో ఏకీభవించలేము అందువలన, ప్రస్తుత కేసులు ఉన్నత న్యాయస్థానానికి త్రిప్పి పంపుటవలన, ప్రతివాదులు అటువంటి విన్నపములు, చట్టరీత్యా, ఉన్నత న్యాయస్థానం ముందు చేయుటకు, స్వేచ్ఛ కలిగియున్నారు.

22. ఇంతకు ముందు జరిగిన చర్చ దృష్ట్యా అప్పీల్లు విజయం పొంది, తద్వారా అనుకూల తీర్పు, సవాలు చేయబడిన ఆర్డరు తొలగించబడినది. కేసు విశిష్టలపై, చట్ట ప్రకారం, క్రొత్తగా వినుట కొరకు ఉన్నత న్యాయస్థానానికి పంపబడినవి. స్మృతి, విభాగం 100, యొక్క ఆవశ్యకత దృష్ట్యా, అప్పీల్లు, మరియు రివిజన్ పిటీషన్లను మొత్తం కలిపి పరిష్కరించాలని చెప్పవల్సిన అవసరం లేనే లేదు, ఎందుచేతనంటే ఈ నాలుగు కేసులు ఒకే ఆర్డరు ద్వారా పరిష్కరించుట జరిగినది.

పైన చెప్పిన విధంగా, తాజాగా విశిష్టతలు ఆధారంగా, తిరిగి పరిష్కరించుటకు, హైకోర్టుకు పంపాలని, ఒక అభిప్రాయానికి వచ్చామేగాని, కేసు విశిష్టతలపై మేము ఏటువంటి అభిప్రాయానికి వ్యక్త పర్చలేదని పైన చెప్పినట్లు తెలియ చేస్తున్నాము. ఈ ఉత్తర్వులుగాని, ఈ అర్డరులో మేము చేసిన ఏటువంటి గమనింపుల వలన గాని, ప్రభావితం కాకుండా, ఉన్నత న్యాయస్థానం ఈ ప్రకారంగా సెకండ్ అప్పీల్లు మరియు రివిజన్ పిటీషన్లు పరిష్కరించవలెను.

.....J

(అభేమనోహర్ సాప్రే)

.....J

(దినేష్ మహేశ్వరి)

కొత్త ఢిల్లీ,

మార్చి, 12, 2019.

<u>గమనిక</u>: స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు, అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.